విద్యుత్ అధికారులకు కొత్త ఫోన్ నెంబర్లు

సనత్‌నగర్: టీజీఎస్‌పీడీసీఎల్ అధికారుల ఫోన్ నెంబర్లను మారుస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 14న సిమ్‌కార్డులు అలాట్ చేయగా, కొత్త నెంబర్లు గురువారం (నేడు) నుంచి అమలులోకి రానున్నాయి. ఈ సమాచారాన్ని వినియోగదారులు గమనించాలన్నారు. కొత్త నెంబర్ల ద్వారా తమ ప్రాంతాల్లోని అధికారులను సంప్రదించి స్థానికంగా ఉన్న సమస్యలను తెలియజేయాల్సిందిగా అధికారులు పేర్కొంటున్నారు.

డివిజనల్ ఇంజనీర్లు (డీఈ)

డీఈ (ఆపరేషన్స్-గ్రీన్‌ల్యాండ్స్)	87124 69036
డీఈ (ఆపరేషన్స్-ప్యారడైజ్)	87124 70324

అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు (ఏడీఈ)

ఏడీఈ (ఆపరేషన్స్-గ్రీన్‌ల్యాండ్స్)	87124 69038
ఏడీఈ (ఆపరేషన్స్-సనత్‌నగర్)	87124 69039
ఏడీఈ (ఆపరేషన్స్-పద్మారావునగర్)	87124 70342
ఏడీఈ (ఆపరేషన్స్-జేమ్స్‌స్ట్రీట్)	87124 70343
ఏడీఈ (సీబీడీ-ప్యారడైజ్)	87124 70341
ఏడీఈ (సీబీడీ-గ్రీన్‌ల్యాండ్స్)	87124 69040
ఏడీఈ (సీఎస్‌సీ-ప్యారడైజ్)	87124 70344

అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈ)

ఏఈటీ (ఆపరేషన్స్-గ్రీన్‌ల్యాండ్స్)	87124 69037
ఏఏఈ (సీబీడీ-గ్రీన్‌ల్యాండ్స్)	87124 69041
ఏఏఈ (ఆపరేషన్స్-సనత్‌నగర్)	87124 69042
ఏఈ (ఆపరేషన్స్-ఎస్సార్‌నగర్)	87124 69043
ఏఈ (ఆపరేషన్స్-మోతీనగర్)	87124 69044
ఏఈ (ఆపరేషన్స్-బేగంపేట)	87124 69045
ఏఈ (ఆపరేషన్స్-ఎర్రగడ్డ)	87124 69046
ఏఈ (ఆపరేషన్స్-గ్రీన్‌ల్యాండ్స్)	87124 69047
ఏఈ (సీబీడీ-గ్రీన్‌ల్యాండ్స్)	87124 69048
ఏఈ (సీబీడీ-గ్రీన్‌ల్యాండ్స్)	87124 69049
ఏఏఈ (సీబీడీ-గ్రీన్‌ల్యాండ్స్)	87124 69050
ఏఈ (సీబీడీ-షిఫ్టు)	87124 69052
ఏఈ (ఆపరేషన్స్-బైబిల్ హౌస్)	87124 70373
ఏఈ (ఆపరేషన్స్-ప్యారడైజ్)	87124 70374
ఏఈ (ఆపరేషన్స్-జనరల్ బజార్)	87124 70375
ఏఈ (ఆపరేషన్స్-క్లాక్‌టవర్)	87124 70376
ఏఈ (ఆపరేషన్స్-పద్మారావునగర్)	87124 70368
ఏఈ (సీబీడీ 1-ప్యారడైజ్)	87124 70365
ఏఈ (సీబీడీ 2-ప్యారడైజ్)	87124 70366
ఏఈ (సీబీడీ 3-ప్యారడైజ్)	87124 70367
జేపీఓ/ఏడీఎం (గ్రీన్‌ల్యాండ్స్)	87124 69053

సెక్షన్ల వారీ ఫ్యూజ్ ఆఫ్ కాల్స్..

గ్రీన్‌ల్యాండ్స్ ఎఫ్‌ఓసీ-1	87124 69093
గ్రీన్‌ల్యాండ్స్ ఎఫ్‌ఓసీ-2	87124 69094
ఎస్సార్‌నగర్ ఎఫ్‌ఓసీ-1	87124 69095
ఎస్సార్‌నగర్ ఎఫ్‌ఓసీ-2	87124 69096
బేగంపేట ఎఫ్‌ఓసీ-1	87124 69097
బేగంపేట ఎఫ్‌ఓసీ-2	87124 69098
సనత్‌నగర్ ఎఫ్‌ఓసీ-1	87124 69099
సనత్‌నగర్ ఎఫ్‌ఓసీ-2	87124 69100
మోతీనగర్ ఎఫ్‌ఓసీ-1	87124 69101
మోతీనగర్ ఎఫ్‌ఓసీ-2	87124 69102
సీఎం క్యాంప్ ఆఫీస్ ఎఫ్‌ఓసీ	87124 69103
ఎర్రగడ్డ ఎఫ్‌ఓసీ-1	87124 69104
ఎర్రగడ్డ ఎఫ్‌ఓసీ-2	87124 69105
ప్యారడైజ్ ఎఫ్‌ఓసీ -1	87124 69136
ప్యారడైజ్ ఎఫ్‌ఓసీ-2	87124 69139
బైబిల్ హౌస్ ఎఫ్‌ఓసీ-1	87124 69137
బైబిల్ హౌస్ ఎఫ్‌ఓసీ-2	87124 69138
క్లాక్‌టవర్ ఎఫ్‌ఓసీ-1	87124 69140
క్లాక్ టవర్ ఎఫ్‌ఓసీ-2	87124 69141
జనరల్ బజార్ ఎఫ్‌ఓసీ	87124 69142
పద్మారావునగర్ ఎఫ్‌ఓసీ-1	87124 69143
పద్మారావునగర్ ఎఫ్‌ఓసీ-2	87124 69145

సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రశంసాపత్రం



సనత్‌నగర్: సనత్‌నగర్ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుతో పాటు కోర్టు పోలీసు కానిస్టేబుల్ శ్రీకాంత్ డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. 2024లో లోక్‌అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించినందుకు గాను డీజీపీ జితేందర్ బుధవారం వారిని అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఓయూ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ జేఏసీ నూతన కమిటీలను చైర్మన్ కొత్తపల్లి తిరుపతి బుధవారం ప్రకటించారు. ఓయూ అధ్యక్షులుగా నేరెళ్ల చరణ్, ఉపాధ్యక్షులుగా నందకిశోర్, హరీష్, సెక్రెటరీగా అరుణ్, ఇంజనీరింగ్ కాలేజీ ప్రెసిడెంట్‌గా బానోత్ ఉమేష్, కార్యదర్శిగా నవీన్, ఓయూ టెక్నాలజీ కాలేజీ ప్రెసిడెంట్‌గా కరుణాకర్, జనరల్ సెక్రెటరీగా పరమేష్‌లను నియమించారు. నూతన కమిటీ నేతలకు ఆర్ట్స్ కాలేజీ ఎదుట నియామక పత్రాలను అందచేశారు.

నేడే బేగంపేట రైల్వేస్టేషన్ ప్రారంభం

వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ



సనత్‌నగర్: అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ.26.55 కోట్లతో పునరభివృద్ధి జరుపుకున్న బేగంపేట రైల్వేస్టేషన్ గురువారం (నేడు) ప్రారంభం కానుంది. ఉదయం 9 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. పునరభివృద్ధి అనంతరం బేగంపేట రైల్వేస్టేషన్ రూపురేఖలు సమూలంగా మారిపోయాయి. ఎయిర్‌పోర్ట్‌కు వచ్చామా..! రైల్వేస్టేషన్‌కు వచ్చామా? అన్న భావన ప్రయాణికులు కలిగేవిధంగా అందంగా తీర్చిదిద్దారు. ఈ రైల్వేస్టేషన్ మీదుగా ప్రతిరోజూ దాదాపు 100 రైళ్ల రాకపోకలు సాగిస్తుండగా, ఈ స్టేషన్ కేంద్రంగా రోజూ 15,000 పైచిలుకు ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకుంటుంటారు. ఇప్పుడు ఈ స్టేషన్‌ను కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశారు. చూడగానే ముగ్ధులను చేసే ప్రవేశద్వారం, ప్రాంగణంలో కనువిందు చేసేలా రాక్‌గార్డెన్ నిర్మాణం, ప్రవేశ ద్వారం వద్ద రాష్ట్ర పక్షి పాలపిట్ట దర్శనం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 12 మీటర్ల అడుగుల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, 2 లిఫ్ట్‌లు, నాలుగు ఎస్కలేటర్లు, సర్క్యులేటింగ్ ఏరియా, ఆధునిక మరుగుదొడ్లు, అప్రోచ్ రోడ్లు, ప్లాట్‌ఫారం రీసర్ఫేసింగ్, వెయిటింగ్ హాళ్లను నిర్మించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే మెరుగైన లైటింగ్ వ్యవస్థ, పటిష్టమైన సమాచార వ్యవస్థ, అప్‌గ్రేడ్ చేసిన పార్కింగ్ స్థలం, దివ్యాంగులకు అనుకూలమైన మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఎనర్జీని ఉపయోగించి పర్యావరణ అనుకూల భవనం తదితర సౌకర్యాలు ఇక్కడ నెలకొల్పారు. స్టేషన్ బయట గ్రీనరీ, రాక్ గార్డెన్, చిన్న నీటి ఫౌంటెన్, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిర్దేశాలకు అనుగుణంగా మురుగునీటి శుద్ధికి ప్లాంట్లు, స్టేషన్ ప్రాంగణంలో ఉద్యానవన రూపకల్పన చేపట్టారు. రూ.12 కోట్ల వ్యయంతో రెండో ప్రవేశద్వారం అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు.







కాంగ్రెస్‌లో చేరిన కంజర్ల విజయలక్ష్మి



పార్టీలో చేరిన విజయలక్ష్మితో టీపీసీసీ అధ్యక్షులు, మహేష్ కుమార్, మంత్రి తుమ్మల

అమీర్‌పేట: మాజీ మంత్రి, దివంగత నేత కంజర్ల లక్ష్మి నారాయణ యాదవ్ కోడలు కంజర్ల విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం 300 మందితో ర్యాలీగా గాంధీ భవన్‌కు వెళ్లి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తామని,పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ, ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి,సీనియర్ నాయకులు మానుక రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అహల్యాబాయి హల్కర్‌కు ఘన నివాళి



మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

బన్సీలాల్‌పేట్: రాజ్మాత అహల్యాబాయ్ హల్కర్ 300వ జయంతి ఉత్సవాలు బుధవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 21 నుంచి 31తేదీ వరకు అహల్యాభాయ్ హల్కర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని బీజేపీ అధినాయకత్వం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ బీజేపీ నాయకులు చాచానెహ్రూనగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు రామంచ మహేష్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేఎం క్రిష్ణ, వై. సురేష్, ఎస్. రాజు, కె. క్రిష్ణ, సత్యనారాయణ, బాలక్రిష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి డిప్యూటీ మేయర్ నివాళి

లాలాపేట: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఓయూ మాణికేశ్వర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డి, టీటీయుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ భారతదేశాన్ని సాంకేతిక రంగంలో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో ప్రధానిగా రాజీవ్‌గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోదాసు నర్సింహా, వేముల శ్రీనివాస్, మంత్రి ప్రవీణ్ పాల్గొన్నారు.

సంస్కరణలు సమర్థవంతంగా అమలు చేసిన రాజీవ్‌గాంధీ



రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

రసూల్‌పురా: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేశారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. 3వ వార్డు ఇంచార్జి ఉత్తరయ్య ఆధ్వర్యంలో బాలంరాయి చౌరస్తాలో రాజీవ్‌గాంధీ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహం వద్ద ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు శ్రీగణేష్ మాట్లాడుతూ ఐటీ. టెలికమ్యూనికేషన్ రంగంలో నూతన విప్లవానికి నాంది పలికారని కొనియాడారు. కార్యక్రమంలో పీసీసీ సెక్రటరీ రాజేష్‌యాదవ్, వార్డు అధ్యక్షుడు మహేష్, ముప్పిడిగోపాల్, ఇటుకరాజు, అష్రాఫ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను ఉపయోగించుకోవాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల

రసూల్‌పురా: కార్పొరేట్ రెస్పాన్సిబిలిటిలో భాగంగా వైద్యులు పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం కార్ఖానా న్యూవాసవీనగర్‌లో ఉమెన్ కేర్ అండ్ పాలి క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఈటల, ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈటల కోరారు. కార్యక్రమంలో నిర్వహాకులు డాక్టర్ సుప్రియ, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికా, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



అదృశ్యమైన రాజు

చిలకలగూడ : చిలకలగూడ ఠాణా పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఎస్‌ఐ జ్ఞానేశ్వర్ తెలిపిన మేరకు.. చిలకలగూడకు చెందిన రాజు (47) షాప్ కీపర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 20న రాత్రి కుల సంఘం నుంచి ఫోన్ వచ్చిందని వెళ్లి అర్ధగంటలో తిరిగి వచ్చాడు. సెల్‌ఫోన్ ఇంట్లో ఉంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పలు ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఫలితం లేకపోవడంతో భార్య అనిత బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభించింది. పోలీసులు బుధవారం తెలిపిన మేరకు.. ఈ నెల 18న హబ్సిగూడలో భవాని మెడికల్ షాపు ముందు మెట్లపై దాదాపు 70 ఏళ్లు ఉన్న ఓ వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు, పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బంది వచ్చి గమనించగా మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

లాలాపేట: లాలాపేట చంద్రబాబునగర్‌లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కో ఆర్డినేటర్ నర్సింగరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం ఉంటుందన్నారు.

రూ.26 కోట్లతో రైల్వేస్టేషన్ అభివృద్ధి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

రాంగోపాల్‌పేట్: అత్యాధునిక సౌకర్యాలతో రూ.26.55 కోట్ల వ్యయంతో పున ర్నిర్మించిన బేగంపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం ఈ నెల 22న నిర్వహిస్తున్నట్లు బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్‌గౌడ్ తెలిపారు. బుధవారం సికిందాబాద్‌లోని తాజ్‌మహల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అమృత్ భారత్ స్టేషన్ పథకంలో కింద బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రధాన మంత్రి మోదీ ప్రభుత్వం ఆధ్వర్యంలో పునరభివృద్ధి చేపట్టారన్నారు.

నేడు హనుమాన్ జయంతి ఉత్సవాలు

లాలాపేట: తార్నాక చౌరస్తాలోని గణపతి దేవాలయం ఆవరణలో గురువారం హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు బీజేపీ నాయకులు బండ శివారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దీని కోసం తార్నాక చౌరస్తా, గణపతి దేవాలయం ఆవరణలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. లోక కళ్యాణార్థం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉదయం 6 గంటల నుంచే ఆంజనేయునికి క్షీరాభిషేకం, సింధూర అలంకరణ, ఆకుపూజ, అర్చనలు ఉంటాయన్నారు.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

అమీర్‌పేట: పొగాకు ఉత్పత్తులను సేవిస్తున్న కారణంగా ప్రతి 8 సెకెన్లకు ఒకరు మృత్యువాత పడుతున్నారని శ్రీ సాయి ఓరల్ హెల్త్ ఛారిటబుల్ ట్రస్ట్, గాంధీ ఆసుపత్రి మాజీ ఆర్‌ఎంఓ డాక్టర్ నాగేశ్వర్‌రావు తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక మాసోత్సవాల్లో బాగంగా బుధవారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశంలో ప్రతి యేటా 10 లక్షల మందికి పైగా పొగాకు ఉత్పత్తుల కారణంగా నోటి క్యాన్సర్ బారినపడుతున్నారని అన్నారు. ర్యాలీలో వైద్యులు శ్రీనాథ్‌రెడ్డి,కుసుమ భోగరాజు, కుసుమ నాని,శ్రీనివాస సమాజ సేవా ట్రస్టు చైర్మన్ పార్థసారథి,సీనియర్ సిటిజన్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు మానిక్ రావు పాటిల్ పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ఎన్ఎస్‌యూఐ ఓయూ అధ్యక్షులు మేడ శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజీవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. దేశంలో సమాచార విప్లవ పితామహుడని రాజీవ్ గాంధీని ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకులు కొనియాడారు.

సనత్‌నగర్: సనత్‌నగర్ నియోజకవర్గంలోని ఐడీహెచ్‌కాలనీ, అమీర్‌పేట బుద్ధనగర్, సనత్‌నగర్ బస్టాప్ వద్ద పార్టీ కార్యాలయం, ఎస్ఆర్‌టీ కాలనీ నెహ్రూ పార్కు సమీపంలో జరిగిన కార్యక్రమాల్లో నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.